
2లో

## 27 వ వార్డులో బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 15 బుధవారం సంపుటి : 27 సంచిక : 253

# వంద మీటర్ల జాతీయ జెండా తో జనగణమన

### - చిన్న వయసులోనే దేశం పట్ల గౌరవం అవసరం
### - ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి





అగ్ని న్యూస్,మార్కాపురం: బాలల దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలో మంగళవారం ఉదయం 100 మీటర్ల జాతీయ జెండా తో జనగణమన గీతాన్ని ఆలపించారు. ఉదయం 8 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశం పట్ల గౌరవం, భక్తి పెంచుకోవాలి అన్నారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు జాతీయ గీతాన్ని ఆలపించడం చాలా గొప్ప కార్యక్రమం 2లో

# బంగారు నాణాల కలకలం

### - దొరికిన వాటి విలువ ఎంతో?



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం నియోజకవర్గం పురాతన విశేషాలకు పుట్టినిల్లు. గతంలో సైతం ఈ ప్రాంతంలో పలువురికి బంగారునాణెములు లభించిన విషయం విధితమే. ఈ కోవలోనే ప్రస్తుతం మండలంలోని వెంకటాద్రిపాలెం పంచాయతీకి చెందిన పలువురు గిరిజనులకు పెద్ద మొత్తంలో బంగారు నాణెములు లభ్యమయ్యాయని వార్తలు వినపడుతున్నాయి. వివరాల లోకి వెళితే.. పునరావాస కాలనీకి చెందిన పలువురు గిరిజనులు ఇతర ప్రాంతాలకు వలస వెళుతుంటారు. ఇదే రీతిన కాలనీకి చెందిన గిరిజనులు మాచర్ల నియోజకవర్గం అచ్చమ్మ కుంట వద్దకు కూలి పనులకై వెళ్లారు. కొందరు గిరిజనులు కృష్ణా నది పరివాహక ప్రాంతంలో చేపలుపడుతున్న నేపథ్యంలో వారికి బంగారు నాణెములు

2లో

# ప్రజల నాడి పట్టి.. మన్ననలు పొందిన... డాక్టర్

### - మండలంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు






అగ్ని న్యూస్, పెద్దారవీడు: రాత్రీ పగలు తేడా లేకుండా వైద్య సేవలు అందించి ప్రాణాలను రక్షించేది వైద్యులు.దేవుడిలా మనప్రాణాల్ని నిలబెట్టే వైద్యుడికి మనంచేతులెత్తి మొక్కుతాం. ఆ వైద్యుల సేవల్ని స్మరించుకుంటూ ఉంటాము.వైద్య వృత్తి మిగతా వాటితో పోల్చుకుంటే కష్టమైంది. ఎంతోకష్టపడి వైద్య వృత్తిలోకి ప్రవేశించే వైద్యులకు నిత్యం ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయి. రోగులను చిరునవ్వుతో పలకరించి వారికి వైద్యం చేయడమే కాకుండా ధైర్యం చెప్పి ప్రాణాలు నిలబెడతారు.

#### కరోనా సమయంలో..

కరోనా విపత్తులో వైద్యులు చూపిన తెగువ మనం కళ్లారా చూశాం. ప్రాణాలకు తెగించి.. ఎందరో ప్రాణాలు నిలబెట్టినప్రాణ దాతలు వైద్యులు. ప్రమాదకరమైన పరిస్థితి ఉన్నా వెనకడుగు వేయకుండా వైద్య సేవలు అందించారు. ఒకవిధంగా కరోనాపై యుద్ధంలో కీలకపాత్ర పోషించారు.వేలాది మంది ప్రాణాలను రక్షించారు.అలాంటి వైద్యుల్లో... పెద్దారవీడు మండలం పెద్దారవీడు ప్రభుత్వ వైద్యశాలలో గత ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. యం. వెంకటేశ్వరరావు ఒకరు.ఆయన విధులలో చేరే నాటికి రోజుకి 30 ఓపి ఉండేది .. ఇపుడు 300 ఓపి లకు తీసుకొచ్చిన ఘనత



2లో

## 27 వ వార్డులో బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ

అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణంలోని 27 వ వార్డ్ లో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేస్తూ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పటాన్ ఇబ్రహీం,ఖాన్, గఫార్, 27వ వార్డు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద మీటర్ల జాతీయ జెండా తో జనగణమన

అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, శ్రీశైల దేవస్థానం ధర్మకర్త డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, పురప్రముఖులు గోపాలుని హరిహరరావు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు, జనసేన నాయకులు తిరుమలశెట్టి వీరయ్య, బీజేపీ నాయకులు మద్దెల లక్ష్మీ, పొట్టి సుబ్బారావు,జనగణమన కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, ఎన్సిసి క్యాడెట్లు,తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం బాలలకు అల్పాహారం పంపిణీ చేశారు.అల్పాహారాన్ని నటరాజ్ హోటల్ అధినేత ప్రసాద్ ఏర్పాటు చేశారు.

## ప్రజల నాడి పట్టి.. మన్ననలు పొందిన... డాక్టర్

ఆయనకే దక్కుతుంది.కొన్ని సంవత్సరాల నుంచి రాత్రింబవళ్లు వైద్యశాలలోనే ఉంటూ హాస్పిటల్ కి వచ్చే పేషెంట్ల పట్ల శ్రద్ధ చూపించి వారి సమస్యను పరిష్కరించేవారు. అలాగే నెలకి 15 కాన్పులు చేసి మండల ప్రజల మన్ననలు పొందారు.ఈ వైద్యాధికారి ప్రమోషన్ మీద కర్నూలు వైద్యశాలకు వెళ్లే సందర్భంగా వారిని హాస్పిటల్స్ సిబ్బంది, మండల ప్రజలు ఘనంగా సన్మానించారు.ఆయన పేషంట్ల పట్ల చూపిన శ్రద్ధను ఈ సందర్భంగా నెమరు వేసుకున్నారు. కరోనా సమయంలో డాక్టర్ వెంకటేశ్వరరావు చేసిన సేవలను మండల ప్రజలు అగ్ని ప్రతినిధితో పాలుపంచుకున్నారు.

# బంగారు నాణాల కలకలం

లభ్యమయ్యాయి. వెంటనే వారు తమ సొంత గ్రామమైన వెంకటాద్రిపాలెం కు చేరుకున్నారు. దొరికిన వాటిలో కొన్నింటిని యర్రగొండపాలెం పట్టణంలోని ఇతరులకు ఒక్కొక్కటి 20 వేల రూపాయలు చొప్పున విక్రయించారని వార్తలు వినిపిస్తున్నాయి. వెంకటాద్రిపాలెం అటవీశాఖ అధికారులు నాణెములు దొరికిన వారిని పిలిపించి గుట్టుచప్పుడు కాకుండా విచారణ చేశారు. తెలంగాణ ప్రాంతంలోని కృష్ణానది పరివాహక ప్రాంతమైన సాగర్ వద్ద దొరికాయని వారు తెలియజేయడంతో వారిని బైండోవర్ చేసుకొని పెద్దమనుషుల సమక్షంలో విచారణ నిర్వహించి వదిలివేసారని సమాచారం. కానీ అసలు విషయం ఏమిటంటే అతి పురాతనమైన ఈ బంగారు నాణెములు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నాలుగవ తరం విక్టోరియా రాణి కాలము నాటివిగా తెలుస్తుంది. ప్రస్తుత బహిరంగ మార్కెట్లో వాటి విలువ ఊహకందని రీతిలో ఉంటుందని తెలుస్తుంది. అసలు ఎన్ని నాణెములు దొరికాయో ఇప్పటివరకు లెక్కలు తేలలేదు. అటవీశాఖ అధికారులు మాత్రం 50 దొరికాయని తెలియజేస్తుంటే, గిరిజనులు మాత్రంతమకు 9 నాణేలు మాత్రమే దొరికాయని వాటిలో నాలుగింటిని అమ్మకాలు చేశామని అంటున్నారు. పూర్తి విచారణ నిర్వహిస్తే పూర్తి స్థాయిలో వివరాలు బయటకు వస్తాయి.మొత్తం మీద పురాతన కాలం నాటి బంగారు నాణేలు కలకలం రేపాయి.

## ప్రధానోపాధ్యాయుని ఔదార్యం - అభినందించిన ఎమ్మెల్యే



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోలా నాగభూషణ్ రెడ్డి, తాను పనిచేస్తున్న పాఠశాలలోని తల్లి లేదా తండ్రి లేని 100 మంది పేద విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా నూతన దుస్తులను అందచేశారు. గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు చేతుల మీదుగా దుస్తులు, విద్యార్థులకు అందజేశారు. ముందుగా మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి వారు దేశానికి చేసిన సేవలను గురించి కొనియాడారు. తదుపరి పేద విద్యార్థులకు బాలల దినోత్సవం నాడు తల్లిదండ్రులు లేని కారణంగా అటువంటి విద్యార్థులు ఆనందానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చేయూత నివ్వటం ఎంతో హర్షించదగ్గ పరిణామమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు .ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ్ రెడ్డి ని ఈ సందర్భంగా అభినందించారు. తాను పనిచేస్తున్న పాఠశాలలోని తల్లి లేదా తండ్రి లేనటువంటి బాలికా విద్యార్థులను గుర్తించి అటువంటి వందమంది విద్యార్థులకు నూతన దుస్తులు అందజేయడం ఎంతో హర్షించదగ్గ పరిణామం అని గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కడప లక్ష్మీదేవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కడప వంశీధర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు బొర్రా కృష్ణారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ బాలు నాయక్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి, నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులకు దుస్తులు అందజేసిన పోలా నాగభూషణ్ రెడ్డిని, ఆహ్వానితులను పూల బోకే, శాలువాతో సత్కరించారు. కార్యక్రమం అనంతరం పాఠశాలలోని బాలికలు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులందరికీ మిఠాయి పంపకంతో బాలల దినోత్సవాన్ని విద్యార్థుల సమక్షంలో పట్టణంలోని బాలికోన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించడం జరిగింది.



## గ్రంధాలయంలో చిత్రలేఖనం పోటీలు

అగ్ని న్యూస్, తర్లుపాడు: తర్లుపాడు శాఖ గ్రంధాలయం లో గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల రెండవ విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు హాజరయ్యారు. మొదటి రోజు బాలల దినోత్సవం సందర్భంగా తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. మండల పరిధి నుండి వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థిని,విద్యార్థులకు గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ చిత్రలేఖనం పోటీలో తర్లుపాడు, మిర్జాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, చెన్నారెడ్డి పల్లె మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఇతర పాఠశాల నుండి ఈ పోటీలో సుమారు 60 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి విద్యానికేతన్ లో బాలల దినోత్సవం



అగ్నిన్యూస్, మార్కాపురం: స్థానిక వాసవి విద్యానికేతన్ నందు బాలల దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ కందేపు రంగయ్య, ఏ ఓ కే రంజిత్ ల ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చాచా నెహ్రూ కు పిల్లలు అంటే చాలా ఇష్టమని ఆయన పుట్టినరోజు పురస్కరించుకుని అందరూ ఆయనకు గులాబీ పూలతో శుభాకాంక్షలు తెలిపే వారని తెలిపారు. మన దేశానికి నెహ్రూ ఎన్నో సంఘ సంస్కరణలు, పంచవర్ష ప్రణాళికలు తీసుకు వచ్చారని సమాజ మార్పుకు పాటుపడాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల వేషధారణలో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగుడైన రాజుతో మానసికంగా దృఢత్వం ఏర్పరచకుని జీవనాన్ని సాగిస్తున్నందుకు అభినందించి యాజమాన్యం ధన సహాయం చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానవతా ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



అగ్ని న్యూస్,పొదిలి: పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి యూనిట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రిగా దేశానికి నెహ్రూ చేసిన సేవలను ఈ సందర్భంగా వక్తలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారథి, కన్వీనర్ యలమందారెడ్డి, అధ్యక్షులు కళ్ళం సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు బండి అశోక్, కార్యదర్శి తాడికొండ వెంకట్రావు, కోశాధికారి సోమిశెట్టి చిరంజీవి, జాయింట్ సెక్రటరీ భూమా సుమంత్, హెల్త్ అడ్వైజర్ గూడూరి వినోద్‌కుమార్, ఎడ్యుకేటర్ బీవీ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వి ఎస్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు,మానవత కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 52 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: నంద్యాల జిల్లా ఆత్మకూరు నుండి త్రిపురాంతకం కు అక్రమంగా రేషన్ బియ్యం ను తరలిస్తుండగా పక్కా సమాచారం తో అధికారులు దాడులు చేసి అదుపులోకి తీసుకున్నారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఏ ఎస్ పి బిభవాని హర్ష కు వచ్చిన సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి గ్రామం వద్ద ఏ పి 04 టి టి 5170 వాహనంలో 52 వివిధ రంగులు గల ప్లాస్టిక్ బ్యాగుల్లో ఉన్న రేషన్ బియ్యం సీజ్ చేశారు. అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న వారి పై త్రిపురాంతకం పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ ఈ డి టి తిరుపతి రెడ్డి, విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుని పరిస్థితి చూసి చలించిన చైర్మన్ చిర్లంచర్ల



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 32వ వార్డ్ లో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ రాజ్యలక్ష్మి కాలని వరకు ఏర్పాటు చేస్తున్న సాగర్ పైప్ లైన్ ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దారిలో ఒక వృద్ధుడి పరిస్థితి చూసి చలించిపోయిన చైర్మన్ చిర్లంచర్ల,వారి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే పెన్షన్ కు ఇంకా ఎందుకు దరఖాస్తు చేయలేదని, విచారణ చేసి పెన్షన్ కు అప్లయ్ చేసి మళ్ళీ దానిపై వివరణ ఇవ్వాల్సిందిగా అడ్మిన్ ను,వాలంటిర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమములో వార్డ్ కౌన్సిలర్ చిన్న షెక్షా,ఇంఛార్జిలు ఉత్తమ్,మహమ్మద్,కాంట్రాక్టర్ డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గిద్దలూరు లో కోతుల పట్టివేత



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలో ఇటీవల కాలంలో కోతుల బెడద ఎక్కువగా ఉన్న దృష్ట్యా గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కోతులను పట్టుకునే వారిని నియమించి కోతులను ప్రత్యేక బోన్ లో బంధించి వాటిని నల్లమల్ల అడవికి తరలించారు.గిద్దలూరు నగర పంచాయతీ శానిటేషన్‌ట పావలి, సీనియర్ అసిస్టెంట్ ఆఫీస్ కుమార్, కౌన్సిలర్ మానం బాలి రెడ్డి, నగర పంచాయతీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్ష్మక్కపల్లె లో బాలల దినోత్సవం



అగ్ని న్యూస్, తర్లుపాడు: భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు తర్లుపాడు మండలంలోని లక్ష్మక్కపల్లి ఎంపీపీ స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు కశ్శెట్టి జగన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14వ తేదీన ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ లో మోతిలాల్ , స్వరూప రాణి దంపతులకు జన్మించారు అని తెలిపారు. గాంధీజీ అనుచరుడుగా స్వాతంత్ర ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారన్నారు. అనేక సందర్భాల్లో జైలుకు వెల్లారని స్వాతంత్రం వచ్చాక 1947 నుంచి 1964 వరకు 17 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉన్నారన్నారు. 1964 మే 27వ తేదీ న అనారోగ్య కారణాలతో 74 ఏళ్ల వయసులో మరణించారన్నారు. బాలలంటే నెహ్రూ కు మక్కువ అని, ఆయన పుట్టిన రోజు ను బాలల దినోత్సవంగా జరుపుకుంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్ షుకుర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలందరికీ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మార్కాపురం విద్యార్థి



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యస్ జీ ఎఫ్ కరాటే పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి పాముల సాయి వెంకట శివబంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా హెచ్ యం మాట్లాడుతూ పాఠశాల నుంచి కరాటే క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీ, తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. జాతీయ స్థాయిలోనూ పతకం సాధించి రాష్ట్రానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రదానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.జాహ్నవి ప్రియా, క్రిష్ణ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సారధి జగనన్న కు మరో అవకాశం ఇద్దాం - చైర్మన్ చిర్లంచర్ల



అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్ర ప్రదేశ్ కు మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. మంగళవారం నిర్వహించిన ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ పాల్గొన్నారు. ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలన్నారు. అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా మరింత చేరువ కానున్నది మన ప్రభుత్వము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్,కౌన్సిలర్ ఫాతిమా షెక్ష, కరిముల్లా, ఇంఛార్జి ఉత్తం,ముస్లిం మైనర్టీ అధ్యక్షులు ఉస్మాన్, పియంసి చైర్మన్ కరిముల్ల , జెసియస్ కన్వీనర్ రవి చంద్ర ,కమిషనర్ గిరి కుమార్ ఎఈ ఆదినారాయణ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశారు.ఈ సేకరణలో ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ఇస్మాయిల్ అన్నారు.




## విశ్రాంత ఉద్యోగులకు

# సకాలంలో ఫించన్ ఇవ్వాలి



అగ్ని న్యూస్, మార్కాపురం: విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం సకాలంలో ఫించన్ ఇవ్వాలి అని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి బాల సుబ్బారావు డిమాండ్ చేశారు.మంగళవారం విశ్రాంత ఉద్యోగుల భవనం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సకాలంలో పెన్షన్ అందటం లేదని డీఎ బకాయిలు చాల పెండింగులో ఉన్నాయని వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఈహెచ్ఎస్,రియింబర్స్ మెంట్ లాంటి అనేక సమస్యల గురించి చర్చించి ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కార్యదర్శి జయరావు ,పాలెం చెంచయ్య, వై బాల శంకరయ్య లు ప్రశాంగించారు.

## ఫోటోగ్రాఫర్స్.. వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



అగ్ని న్యూస్,పొదిలి: పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పొదిలిలోని తూర్పు పాలెం లో పాఠశాలలో కేక్ కట్ చేసి పిల్లలకు నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్స్, రబ్బర్లు పంపిణీ చేయడమైనది. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు రావూరి శ్రీకాంత్, వై బాల ప్రసాద్, సిహెచ్ శీను, కృష్ణ, వడ్లమాని శ్రీనివాసులు,తాళ్లూరు కిలోన్, బంగారు వెంకటేశ్వర్లు,సిహెచ్ శివ, రావూరి శ్రీధర్,వై వెంకటేశ్వర్లు నరసింహ తదితరులు పాల్గొన్నారు. చివరగా పిల్లలకి కేకులు, బిస్కెట్లు పంపిణీ చేయడమైనది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# ప్రభుత్వాసుపత్రిలో బాలల దినోత్సవ కార్యక్రమం

అగ్ని న్యూస్, గిద్దలూరు

గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బాలల దినోత్సవం నవజాత శిశు సురక్ష వారోత్సవాలు, న్యుమోనియా నియంత్రణ కార్యక్రమము, జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి మెడికల్ సూప పరింటెండెంట్ డాక్టర్ సుధాకర్ అధ్యక్షత వహించారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ మన దేశంలో ప్రతి 1000 జననాలకు 20 మంది శిశువులు ఒక సంవత్సరం లోపే మరణిస్తున్నారు, దీనిని 9 కి చేయవలసిన అవసరం ఉందన్నారు. మరియు 5 సంవత్సరాల లోపు పిల్లలు న్యుమోనియా తో ప్రతి సంవత్సరం 5 మంది మరణిస్తున్నారు. దీనిని 3 గా తగ్గించడానికి అందరూ క్రృషి చేయాలని అన్నారు. బాలల దినోత్సవ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమానికి గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారి గ్లోరి, ఈ ఆసుపత్రి లోనే జన్మించిన చిన్నారులు మైఖేల్ పాల్,లోహిత లచే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఎన్ఎంలకు ఆశా కార్యకర్తలకు, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ గౌసియా , నియోనేటల్ రిససిటేషన్ గురించి వివరించారు. చిన్నపిల్లల సివిల్ సర్జన్ డాక్టర్ సుధాకర్ నిమోనియా నియంత్రణ గురించి వివరించారు. డాక్టర్ సుధాకర్ ప్రజలు ప్రభుత్వాసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నవజాత శిశు మరణాలను అరికట్టడానికి మార్గాలు.

1. క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలి.
2. ప్రభుత్వాసుపత్రిలో సుఖ ప్రసవం చేయించుకోవాలి
3. బిడ్డ పుట్టిన గంట లోపల తల్లిపాలు కచ్చితంగా ఇవ్వవలెను.
4. బిడ్డకు ఆరు నెలలు వయస్సు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వవలెను
5. ఆరు నెలల నుండి తల్లిపాలతో పాటు అదనపు మెత్తటి ఆహారాన్ని ఇవ్వవలెను.
6. క్రమం తప్పకుండా టీకాలు వేయించుకొనవలెను.
7. ప్రథమ చికిత్స కు మీ సమీపంలోని ఆశ కార్యకర్తను లేదా సచివాలయం ఎ.ఎన్.ఎం. ను సంప్రదించవలెను.
8. అనారోగ్యం ఎక్కువైతే 108 ద్వారా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొనవలెను.
9. ప్రభుత్వ పి.హెచ్.సి లలో లెవెల్ 1 బేసిక్ న్యూ బార్న్ కార్నర్, సి.హెచ్.సి., ఏరియా హాస్పిటల్ లో లెవెల్ 2 ఎన్. బి.ఎస్.యు. సేవలు, జిల్లా ఆసుపత్రులలో లెవెల్ 3. ఎస్. ఎన్.సి. యు. సేవలు, మెడికల్ కాలేజీలలో లెవెల్ 4 ఎన్.ఐ.సి.యు. సేవలు ప్రజలకు ఉచితంగా అందుబాటులో కలవు. పై ప్రభుత్వ ఆసుపత్రులలో సుక్షితులైన డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది ఉంటారు.
10. అత్యవసర పరిస్థితులలో నవజాత శిశువులను ఒక ఆసుపత్రి నుండి పై స్థాయి ఆసుపత్రికి అత్యంత సురక్షితంగా నియోనేటల్ అంబులెన్స్ ద్వారా చేయబడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఎం ఓ డాక్టర్ రమణారెడ్డి, సివిల్ సర్జన్ డాక్టర్ జయమ్మ నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి ఇతర వైద్యులు డాక్టర్ ఆదాం, గౌసియా , ప్రవీణ్, అబ్దుల్ ఖాలిక్, ఆయేషా, మధు కిరణ్, అశోక్, శ్రీకాంత్, వైష్ణవి, ఆసుపత్రి యొక్క ఇతర నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది ,గిద్దలూరు పరిసర ప్రాంతాల నుంచి ఎ.ఎన్.ఎం, ఆశా కార్యకర్తలు, పేషెంట్లు, పిల్లలు మొదలైనవారు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




### ఎస్పీ గార్గ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

# శిక్షణ డియస్పి




అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రకాశం జిల్లాకు ఆరు నెలల పాటు శిక్షణ నిమిత్తం వచ్చిన ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మలిక గార్గ్ ని మర్యాద పూర్వక ంగా కలసి పుష్ప గుచ్ఛం అందచేశారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.ట్రైనీ డిఎస్పీ మార్కాపురం సబ్ డివిజన్ ప రిధిలోని తన శిక్షణ నిర్వహించనున్నారు.

# సి సి రోడ్ల ను ప్రారంభించిన ఎమ్మెల్యే




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 12,13 బ్లాక్ లలో నూతనంగా నిర్మించిన సి సి రోడ్లను ఎమ్మెల్యే కేపి నాగార్జున రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళీ కృష్ణ, వైస్ చైర్మన్లు షేక్.ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్స్ షేక్షావలి, కరిముల్లా , ఇంచార్జి స్ఉత్తమ్ కుమార్, ఉస్మాన్, పి యం సి చైర్మన్ కరిముల్లా, డి ఈ సుభాని,ఏ ఈ ఆదినారాయణ పాల్గొన్నారు .

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)

RK అగ్ని న్యూస్ The Power Of Truth
15 బుధవారం,నవంబర్ 2023

### బాలుర ఉన్నత పాఠశాలలో

## బాలల దినోత్సవం



అగ్ని న్యూస్, మార్కాపురం: జవహర్ లాల్ నెహ్రూ 135 వ జయంతి, బాలల దినోత్సవాన్ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.నెహ్రూ చిత్రపటానికి , పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పూలమాలలతో అలంకరించినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాటశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### టీడీపీ.. జనసేన

## నాయకుల సమావేశం



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి, జనసేన నేతల ఆత్మీయ సమావేశం మంగళవారం త్రిపురాంతకం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరిఎరిక్షన్ బాబు, జనసేన ఇన్చార్జ్ పాకనాటి గౌతమ్ రాజ్ పాల్గొన్నారు.ముఖ్య నాయకులతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు.ఉమ్మడిగా కార్యక్రమాలలో పాల్గొనాలని నిర్ణయించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఐదు మండలాల టిడిపి, జనసేన అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)